చార్మినార్ అందాలకు ఫిదా

◆ సొగసైన కట్టడంచూసి మంత్రముగ్ధులైన సుందరాంగులు ◆ పాతబస్తీ పరిసరాలకు సరికొత్త శోభ

హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాత చార్మినార్ మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్‌కు అద్భుతమైన మధురానుభూతులను మిగిల్చింది. ఐదు శతాబ్దాలుగా హైదరాబాద్ మధ్యన ఠీవిగా నిలబడి ఉన్న ఈ సొగసైన కట్టడంను చూసి సుందరాంగులు మంత్రముగ్ధులయ్యారు. మంగళవారం సందర్శన కోసం చార్మినార్ వద్దకు పర్యాటక బస్సులతో చేరుకున్న మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లకు అధికారులు రెడ్‌కార్పెట్ స్వాగతం పలికారు. స్థానిక కళాకారులు వారికి సాంప్రదాయిక అరబ్బీ మార్ఫా వాయిద్యాలతో స్వాగతం పలికారు. మార్ఫా శబ్దాలతో మమేకం చేస్తున్నట్లుగా కొందరు అందాలబామలు స్టెప్పులతో నృత్యం చేసి, స్థానిక సంస్కృతికి అనుకూలంగా తాము అనునయించారు. ఈ అందాల రాయబారులతో చార్మినార్ పరిసరాలు ఒక సరికొత్త శోభను సంతరించుకున్నాయి. చారిత్రాత్మిక చార్మినార్ వద్ద నఉండి ప్రజలకు అభివాదం చేస్తూ, తమ ఆనందం, సంతోషాన్ని వ్యక్తం చేశారు. చార్మినార్ అందాలను ఈ అందగత్తెలు తమ సెల్‌ఫోన్‌లలో ఫోటోలను తీసుకున్నారు. అనంతరం ప్రపంచ అందగత్తెలు చార్మినార్ ముందు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ప్రసిద్ధ చుడీ బజార్ (లాడ్‌బజార్)లో గాజులు, ముత్యాల హారాలు, ఇతర అలంకరణ వస్తువుల షాపింగ్ చేసి, స్థానిక హస్త కళల పట్ల ఆసక్తిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా లాడ్‌బజార్ వ్యాపారుల ఉదారత కనిపించారు. మిస్ వరల్డ్ పోటీదారులు కొనుగోలు చేసిన వస్తువులను ఉచితంగానే అందజేశారు. డబ్బులు తీసుకునేందుకు వ్యాపారుల నిరాకరించారు. హైదరాబాద్ విశిష్టతను చార్మినార్ లాడ్‌బజార్ ప్రత్యేకతలను ప్రపంచవ్యాప్తంగా తమ దేశాల్లో చాటాలని ఈ సందర్భంగా వ్యాపారులు మిస్ వరల్డ్ కంటెస్టెంట్లను కోరారు. కొందరు గాజుల తయారీ ప్రక్రియను స్వయంగా పరిశీలించి, నిపుణులైన కళాకారులు, శిల్పులకు ప్రశంసలు తెలిపారు.

11.825 కిలోల గంజాయి స్వాధీనం

-నిందితుడు సుదీప్ కుమార్ అరెస్టు

అత్తాపూర్ మే 13,ప్రభాతవార్త : శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు భారీగా ఎండు గంజాయిని పట్టుకున్నారు. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ దేవేందర్ రావు వివరాల ప్రకారం.. ఎన్ డి పి ఎస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ రంగారెడ్డి దశరథ, డీఈఎంఓ కృష్ణప్రియ ఆధ్వర్యంలో శంషాబాద్ ఎక్సైజ్ పోలీసు సిబ్బంది విశ్వసనీయ సమాచారం మేరకు పీవీఎన్ఆర్ ఎక్స్రెస్ వే పిల్లర్ నెంబర్ 240 సమీపంలో తనిఖీలు నిర్వహించారు. ఒడిశా రాష్ట్రంలోని గజపతి జిల్లాకు చెందిన సుదీప్ కుమార్ ను అరెస్టు చేశారు. అతడి నుంచి 11.825 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు తన స్వస్థలం నుంచి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుంచి ఎండు గంజాయిని కొనుగోలు చేసి రాజేంద్రనగర్ చింతల్ మెట్ ఆరంఘర్ ప్రాంతాలలో ఇతరులకు విక్రయించేవాడని విచారణలో తేలింది. మేరకు నిందితుని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ దేవేందర్ రావు తెలియజేశారు.

డిఎస్పి ఇంట్లో అక్రమ మందుగుండు సామగ్రి పట్టివేత

హయాత్ నగర్, మే 13 ప్రభాతవార్త: లంచం తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడిన డీఎస్పీ ఇంట్లో అధికారులు సోదలు చేయగా అక్రమంగా నిల్వ ఉంచిన మందు గుండు సామాగ్రి దొరకడం సంచలనంగా మారింది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలు సీఐ నాగరాజు గౌడ్ కథనం ప్రకారం.... సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ కొండం పార్థ సారథి, ఇన్స్పెక్టర్ పి. వీర రాఘవులు లంచం తీసుకుంటూ సోమవారం ఏసీబీకి పట్టుబడగా ఏసీబీ అధికారులు ఇరువురి మీద కేసు నమోదు చేశారు. ఈ మేరకు మంగళవారం హయత్ నగర్ డివిజన్ పరిధి దత్తాత్రేయనగర్ లోని పార్థ సారథి ఇంట్లో ఏసీబీ హైదరాబాద్ సిటీ రేంజ్2 ఇన్స్పెక్టర్ సిహెచ్. మురళీ మోహన్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించగా అక్రమంగా నిల్వ చేసిన 21 లైవ్ రౌండ్లు, 69 ఖాళీ కాట్రిడ్జ్‌లు, ఒక కాట్రిడ్జ్‌ల స్టాండ్‌ను కనుగొన్నారు. ఏసీబీ ఇన్స్పెక్టర్ మురళీ మోహన్ ఫిర్యాదు మేరకు హయత్నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విత్తన కంపెనీలపై ఆకస్మిక తనిఖీలు..

తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

దుండిగల్, మే 13, ప్రభాతవార్త

వ్యవసాయ శాఖ జిల్లా టాస్క్ ఫోర్స్ టీం ఆధ్వర్యంలో గండి మైసమ్మ దుండిగల్, కుత్బుల్లాపూర్, బాలానగర్ మండలంలో గల వివిధ విత్తన కంపెనీలలో తనిఖీలు నిర్వహించారు. మంగళవారం కొంపల్లిలోని నూజివీడు సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కుత్బుల్లాపూర్ మండలంలోని తెలంగాణ స్టేట్ సీట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ విత్తన కంపెనీలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ ఆధ్వర్యంలో ఎం. శివకుమార్ విత్తన ధ్రువీకరణ అధికారి హైదరాబాద్ వారు మండల వ్యవసాయ అధికారి యాదగిరి, బాలనగర్ మండల వ్యవసాయ అధికారి సాయి రమేష్‌లు తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి విత్తన కంపెనీ వారు నాణ్యమైన విత్తనము తయారు చేయాలని సూచించారు. అనంతరం స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డులు విత్తన నిల్వలను పరిశీలించడం జరిగింది. ఎవరైనా కంపెనీవారు అనుమతి లేని విత్తనాలు గాని నాణ్యతలేని విత్తనాలు గాని సరఫరా చేస్తే విత్తన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

బ్రహ్మోత్సవాల ప్రారంభ సూచకంగా ధ్వజారోహణం

స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

చిక్కడపల్లి, మే 13 ప్రభాతవార్త:

చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రారంభ సూచకంగా ముందుగా గరుడ పటాన్ని ఊరేగించి బ్రహ్మాది దేవతలను ఆహ్వానిస్తూ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి సమక్షంలో ధ్వజారోహణ ఉత్సవాన్ని మంగళవారం పాంచరాత్రాగమ శాస్త్రోనుసారంగా క్షేత్రసాంప్రదాయంగా అంగరంగ వైభవోపేతంగా జరిగింది. అలయం వ్యవస్థాపక వంశీయులు జి.శ్రీనాథ్‌గౌడ్-కీర్తి దంపతులు, ఈవో, సహాయ కమిషనర్ ఎస్.అన్నపూర్ణ ఆధ్వర్యంలో జపహోమ, పూజ, అర్చనాది సేవలతో ధార్మిక ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ ఉత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఉత్సవాల్లో భాగంగా సుప్రభాతసేవ, బిందె తీర్థము, బాలభోగము, పఠాధివాసము, హవనము, మంత్రపుష్పం, తీర్థప్రసాదాన్ని భక్తులకు అందించారు. అనంతరం మహానివేదన, మంత్రపుష్పం పూర్తయిన తర్వాత భేరిపూజ, దేవతాహ్వానము, హవనము, బలిహరణం వంటి కార్యక్రమాలు పూర్తయిన అనంతరం 'శేషవాహనసేవ' జరిగింది. కాగా శుక్రవారం పల్లకీసేవ, రాత్రి హంసవాహనసేవ ఉంటుందని అధికారులు తెలిపారు.

నేడు హంసవాహనసేవ

కాగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం హంసేవాహన సేవ ఉంటుందని ఆలయం అలయం వ్యవస్థాపక వంశీయులు జి.శ్రీనాథ్‌గౌడ్, ఈవో, సహాయ కమిషనర్ ఎస్.అన్నపూర్ణ వివరించారు. ఉదయం సుప్రభాతసేవ, పుణ్యాహవాచనము, బిందెతీర్థము, హవనము, బలిహరణం, బాలభోగము, మంత్రపుష్పము, పల్లకీసేవ, మహానివేదన, వేదపారాయణాలు, ద్రావిడ ప్రబంధము ఉంటుంది.

20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం..

కరపత్రాలను పంచుతున్న సిఐటియు నాయకులు

నిజాంపేట్, మే 13, ప్రభాతవార్త

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ జేఎన్టీయూ ఆటో స్టాండ్ వద్ద మే 20 దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలనే ప్రచారంలో భాగంగా బాచుపల్లి ఏరియా సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. మేడ్చల్ జిల్లా సిఐటియు నాయకులు ఏం చంద్రశేఖర్, సిఐటియు ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ జమీల్, వెంకటేశ్వరరావు, ఆటో యూనియన్ సీనియర్ నాయకులు ప్రభుదాస్, బాబు నాయక్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు ఆటో రవాణా రంగ కార్మికుల జీవితా లను దిగజార్చి, చిద్రం చేస్తున్నాయన్నారు. కార్మికుల మెడకు ఉరితాడు లాంటి నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, మోటార్ వాహన చట్టం 2019 ని సవరిం చాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి స్కీం ద్వారా నష్టపోతున్న ఆటో క్యాబ్ డ్రైవర్లకు నెలకు రూ.4,500 ఇచ్చి వారి జీవితాలకు భరోసా కల్పించాల న్నారు. ఈఎస్ఐ, పిఎఫ్ చట్టాలను సవరించి ఆటో రవాణా రంగ కార్మికులందరికీ వర్తించేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షలు ఇవ్వాలన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు, టోల్ చార్జీలను తగ్గించాలని కోరారు. కార్మిక హక్కులు, కార్మిక ఉద్యమాలను, మన ఆటో రవాణా రంగాన్ని, మన బతుకులు, భద్రతను కాపాడుకోవడానికి మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు అందరూ పాల్గొనాలని సిఐటియు పిలుపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు భాస్కర్, నరసింహ, లింగారెడ్డి, లతీఫ్, హెచ్ఎంటి అశోక్, అక్తర్, ప్రకాష్, వెంకటమ్మ పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త

క్యారీబ్యాగ్‌ల పేరుతో దోపిడీ..!

- మాల్స్‌లల్లో సంస్థ లోగోలు ముద్రించి విక్రయిస్తున్న వైనం
- ఒక్కోబ్యాగ్‌కు రూ.5నుంచి 20 వరకు వసూళ్లు
- జరిమానాలు వేస్తున్నా కానరాని మార్పు
- ప్రశ్నించినవారిపై గొడవకు దిగుతున్న నిర్వాహకులు
- ఫ్రీగా ఇవ్వకపోతే ఫిర్యాదు చేయాలంటున్న అధికారులు

హైదరాబాద్, మే 13,ప్రభాతవార్త:

షాపింగ్ మాల్స్,సూపర్‌మార్కెట్‌లకు షాపింగ్ చేయడానికి వెళ్లినప్పుడు తీసుకోవడం పూర్తయ్యాక..బిల్లు చెల్లించే సమయంలో క్యాష్ కౌంటర్‌లో ఉండే వ్యక్తి నుంచి మనకోమాట వినబడతుంది." క్యారీబా ్యగ్ కావాలా సర్" అని.. ఆసమయంలో మనం స్పందించి కావాలి అనగానే మనం తీసుకున్న సరుకులధరలకు మరోరేటు కలపబడుతుంది అదే క్యారీబా ్యగ్ ధర. ఆసమయంలో వేలరూపాలు పెట్టి సరుకులు కొన్నాం..క్యారీబ్యాగ్ గురించి మాట్లాడితే ఏమనుకుంటారోనని మనసులో అనుకుని వారు అడిగినంత చెల్లించి బిల్లు తీసుకుని వెళ్ళిపోతుంటాం. ఇది మాల్స్,సూపర్ మార్కెట్‌లలో నిత్యం జరిగే తంతు.కానీ ఇటీవల పలువురు వినియోగదారులు తమసంస్థల లోగోలు ముద్రించి ఉండటంతో ప్రశ్నించడంతోపాటు సంస్థలపై కేసులు వేస్తున్నారు. ఇటీవల చత్తీస్ ఘడ్‌లో దినేష్ ప్రసాద్ రతూరీ అనే వ్యక్తి షోరూం యాజమాన్యాన్ని నిలదీయడమే కాకుండా వినియోగదారుల ఫోరాన్ని సంప్రదించి 9వేలు పరిహారం కూడా పొందాడు. అదేవిధంగా కొద్దిరోజుల క్రితం ఉప్పల్‌కు చెందిన శ్రీకాంత్ అనేవ్యక్తికి ఊడా ఇలాంటి అనుభవమే ఎదురైంది. బేగంపేట్‌లోని షాపర్ స్టాప్‌లో షాపింగ్ చేసిన అతనికి బిల్లు కట్టే సమయంలో క్యారీబ్యాగ్‌తో కలిపి రూ.5ఎక్కువ బిల్లు వేసారు. మీషాప్‌లో కొన్న వస్తువులకు మీరే క్యారీ బ్యాగ్ ఇవ్వాలి కదా ని అతను అడిగితే అందుకు వారి దగ్గరనుంచి ఎలాంటి సమాధానం రాలేదు. ఈవిషయంపై అతను తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేశాడు. వారిద్దరి వాదనలు విన్న రాష్ట్ర వినియోగదారుల సమాచార వివాద పరిష్కార కేంద్రం...ఆషాప్‌కు రూ.7వేల జరిమానా విధించింది. షాప్‌లోగోలు ముంద్రించి ఉండే క్యారీ బ్యాగ్ ను ఉచితంగా ఇవ్వాలని,లోగోలు లేని సంచినే ఖరీదు కట్టి అమ్మాలని తెలిపింది. అతని ఫిర్యాదుతో ఏషాప్ అయినా సరే తమ లోగో ఉన్నబ్యాగ్ ను ఉచితంగా ఇవ్వాలని ఆదేశాలిచ్చింది. లేదంటే జరిమానా విధిస్తామని హెచ్చరించింది.

హక్కులున్నాయి..మోసపోవద్దు..

వినియోగదారుల హక్కులపై అవగాహాన ఉంటే మోసపోయే అవకాశం ఉండదని పలువురు అభిప్రాయపడుతున్నారు.వినియోగదారుల ఫోరాన్ని వినియోగిచుకొని తాము మోసపోకుండా జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు.మోసపోతున్నామని తెలిసినా పట్టించుకోకపోతే ఎప్పుడూ మోసపోవాల్సిందేనని అంటున్నారు.అమెరికాకు చెందిన రాల్స్ నాడార్ కృషి ఫలితంగా 1962లో వినియోగదారులకు హక్కులు ఉనా ్నయని నాడు అమెరికన్ కాంగ్రెస్‌లో ప్రకటించారు. ఐక్యరాజ్య సమితి ఆదేశాల మేరకు 1973 నుండి ఏటా మార్చి 15న వినియోగదారుల దినోత్సవం జరుపుకుంటున్నాం. మన దేశంలో 1986లో వినియోగదారుల చట ్టం అమల్లోకి వచ్చింది. ఈచట్టం రాకముందు వినియోగదారులు తాము కొనుగోలు చేసిన వస్తువు నకిలీదని తేలినా.. తాము పొందిన సేవలు నాసీరకంగా ఉన్నాయని భావించినా ఏం చేపలేని పరిస్థితి.ఈక్రమంలో వచ్చిన చట్టం వినియోగదారుల హక్కులను పరిరక్షిస్తూ వస్తోంది.అయితే ఇంకా చాలా మందిలో చట్టంపై అవగాహాన లేదు. వ్యాపారులు,ఉత్పత్తి సంస్థలు విక్రయించే ప్రతి వస్తువు వినియోగదరుల చట్టపరిధిలోకి వస్తుంది.బ్యాంకింగ్ ఫైనాన్సింగ్,బీమా,రవాణా,ప్రాసెసింగ్,ఎలక్ట్రికల్,ఎనర్జీ, లాడ్జింగ్,గృహనిర్మాణం,వినోదంతోపాటు వైద్యసేవలు నర్సింగ్ హోమ్‌లు పలు రకాల సేవలు సైతం ఈచట్టం పరిధిలోకి వస్తాయి. వస్తువుల కొనుగోళ్లు సేవల్లో మోసపోయామని భావిస్తే సదరు వినియోగదారులు అన్ని ఆధారాలతో ఫోరంలో ఫిర్యాదు చేసి 90రోజుల్లో న్యాయం పొందొచ్చు.

ఫిర్యాదు ఇలా..

వస్తువు కొనగోలు చేసిన నాటి నుండి రెండేళ్ల లోపు వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం..కింద కేసు నమోదు చేసుకోవచ్చు. ఫిర్యాదు స్వీకరించిన ఫోరం 21రోజుల్లోగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యాపార సంస్థకు నోటీసులు జారీచేస్తారు. 21రోజుల్లోపు ఆఫిర్యాదుకు విచారణకు అర్హత ఉందా లేదా నిర్ణయిస్తారు. ఫిర్యాదు చేసిన నాటి నుండి 90రోజుల్లోగా వినియోగదారుడికి సత్వర పరికష్కారం సెక్షన్ 27కింద నమోదు చేసి సదరు వినియోగదారుల ఫోరం కమీషన్‌కు చూపించాల్సి ఉంటుంది.

ఈఆధారాలు కచ్చితంగా ఉండాలి..

ఏదుకాణం,సంస్థలో కొనుగోలు చేసిన బిల్లు,బిల్లులో కొనుగోలు చేసిన వస్తువు లాట్ నెంబర్, ఎంఆర్‌పీ,ఎక్స్‌పైర్ డేట్ ఇలా అన్ని వివరాలు ఉండాలి.బిల్లుపై సంబంధింత వ్యాపారి సంతకం సీలు ఉండేలా చూసుకోవాలి. కొనుగోలు చేసిన వస్తువుల నాణ్యత పరిమాణంలో మోసం జరిగిందని భావించినప్పుడు అన్ని ఆధారాలను జీరాక్స్ కాపీతో పాటు వినతిపపత్రం ద్వారా వినియోగదారులఫోరంలో కేసు నమోదు చేసి న్యాయం పొందవచ్చు.

రాజీవ్ యువవికాసం దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించాలి

-పరిశీలించిన దరఖాస్తుల వివరాలు బ్యాంకులకు పంపాలి

-అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం

హైదరాబాద్, మే 13,ప్రభాతవార్త:

రాజీవ్ యువ వికాసం పథకం కింద నమోదైన దరఖాస్తులనుఈ నెల 15 లోగా పూర్తిస్థాయిలో పరిశీలించి సంబంధిత బ్యాంకులకు త్వరితగతిన పంపాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం రాజీవ్ వికాసం పథకంపై సంబంధిత మండల కన్వీనర్లు, వివిధ కార్పొరేషన్ అధికారులు, ఎల్‌డియం, జిహెచ్ఎంసి అధికారులతో కలెక్టరేట్ నుండి కార్పొరేషన్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కింద నమోదైన అన్ని దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలన ఈనెల 15లోగా బ్యాంకులకు పంపాలని ఆదేశించారు. ఆన్లైన్లో నమోదు చేసుకొని సంబంధిత పత్రాలను నేటికీ సమర్పించని లబ్ధిదారులు తమ తమ వార్డు ఆఫీసులలో సత్వరమే సమర్పించాలని సూచించారు. అలాగే నమోదు కాబడిన దరఖాస్తుల సంఖ్య1,28,763 ఇందులో నేటి వరకు 1,11,536దరఖాస్తులను మండల స్థాయిలో పరిశీలించడం జరిగిందని అలాగే ఇప్పటివరకు 40,994 దరఖాస్తుల వివరాలను సంబంధిత బ్యాంకులకు పరిశీలన నిమిత్తమై పంపడం జరిగిందని తెలిపారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో జిహెచ్ఎంసి యుడి అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ముకుంద రెడ్డి, ఎల్డిఎం సుబ్రహ్మణ్యం, ఈడిఎస్ సి కార్పొరేషన్, డిబిసిడిఓ ఆశన్న, ఆర్‌డిఓ రామకృష్ణ అన్ని మండలాల కన్వీనర్లుపాల్గొన్నారు.

టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి

తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం

చిక్కడపల్లి, మే 13 ప్రభాతవార్త:

తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో "తెలంగాణలో ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి నమూనా ప్రజా అనుకూలమేనా' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సదస్సులో వక్తలు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆవేశంగా, ఆక్రోశంగా 'నన్ను కోసినా ఒక్క రూపాయి కూడా మీకు వేతనాలు పెంచలేను. మీ డిమాండ్లు తీర్చలేను" అన్న మాట ఎందుకీ పరిస్థితి వచ్చింది ? ఇది బేలతనమా ? నిస్సహాయతా? ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో చేతులెత్తేసిన రాజకీయ వైఫల్యమా? అన్న మాటలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని సమావేశం అభిప్రాయపడింది. కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా, అర్హులైన వారికి రేషన్ కార్డులు సకాలంలో ఇవ్వలేదు. అర్హులకు ఆసరా పెన్షన్ లు కొత్తవి మంజూరు చేయలేదు. 2016 రూపాయల నుండీ 4,000 రూపాయలకు పెన్షన్ పెంచి ఇవ్వలేదు. రైతులకు 2024 ఖరీఫ్ లో రైతు భరోసా అసలు ఇవ్వలేదు. 20242025 రబీ లో చెల్లిస్తున్న పెట్టుబడి సహాయం కూడా వేగంగా అందించడం లేదు. హామీ ఇచ్చినట్లుగా కౌలు రైతులను గుర్తించడానికి పూను కోలేదు. హామీ ఇచ్చిన విధంగా భూమి లేని కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు రైతు బీమా పథకం విస్తరించలేదు. ఎస్.సి., ఎస్.టీ సబ్ ప్లాన్ ల అమలు కూడా సరిగా చేయలేదు. బీసీ వర్గాలకు మైనారిటీలకు బడ్జెట్లలో తగిన కేటాయింపులు చేయలేదు. కేటాయించిన నిధులను ఖర్చు కూడా చేయలేదుని సమావేశం పేర్కొంది. కొత్త భూసేకరణ కోసం ఎన్నికల హామీకి భిన్నంగా 2013 చట్టం ప్రకారం కాకుండా 2017 ప్రకారం నోటిఫికేషన్ లు ఇస్తున్నారు. హెచ్‌సియు భూముల విషయంలో పూర్తి స్థాయి పరిణామాలు ఊహించకుండా, యూనివర్సిటీ భూముల అమ్మకాలకు పూనుకోవడం చర్చనీయాంశంగా మారిందని సమావేశం తెలిపింది.

ఈ సమావేశంలో ప్రొఫె సర్ హరగోపాల్, ప్రజా శాస్త్రవేత్త డాక్టర్ బాబూ రావు, టిపిజేఏసీ కో కన్వీనరు కన్నెగంటి రవి అంబటి నాగయ్య, రవిచంద్ర, మైసా శ్రీనివాస్, డాక్టర్ వనమాల, ఎన్ఎపిఎం జాతీయ కమటీ సభ్యులు మీరా సంఘమిత్ర, డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పి.శంకర్, ఫార్మా సిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యురాలు సరస్వతి కవుల, పర్యావరణవేత్త నిఖిత, చిత్తనూరు ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకుడు బండారు లక్ష్మయ్య, దిలావేర్ పూర్ ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యుడు ఆర్.విజయ్ కుమార్, సామాజిక కార్యకర్త ఖలీదా ఫర్వీన్, న్యాయవాది అప్సర్ జహాన్, స్వతంత్ర పరిశోధకులు ఉషా సీతాలక్ష్మి, మహిళా రైతుల హక్కుల వేదిక సభ్యురాలు ఆశాలత, ్రతు స్వరాజ్య వేదిక ప్రతినిధి కిరణ్ కుమార్ విస్సా తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

జాతీయ బి.సి లిబరేషన్ టైగర్ ఫోర్స్ వైస్ ప్రెసిడెంట్‌గా డా. చంద్రశేఖర్

చంద్రశేఖర్‌కు నియామకపత్రం అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య, ర్యాగఅరుణ్ తదితరులు

హైదరాబాద్, మే 13,ప్రభాతవార్త: జాతీయ బి.సి లిబరేషన్ టైగర్ ఫోర్స్ వైస్ ప్రెసిడెంట్‌గా డా. చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. ఈమేరకు మంగళవారం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పి. ఆర్. కృష్ణయ్య ,జాతీయ బి.సి కొఆర్డినేటర్ ర్యాగా ఋషి అరుణ్ కుమార్ చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఈసందర్భంగా డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆర్‌కృష్ణన్న పుట్టుకతోనే నాయకుడని ఆయన్ను ఏపార్టీ ఏనాయకుడు తయారు చేయలేదన్నారు. ఏపదవి లేకుండానే ప్రజా నాయకుడి ఎదిగి నాయకుడనే పదానికి కొత్త అర్థం సృష్టించారన్నారు. ప్రజల కోసం ప్రజల అభివృద్ధి కోసం పోరాడి కొత్తకొత్త స్కీములు పెట్టించిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. చాలా మంది రాజకీయ పార్టీల చుట్టూ తమ తమ అభివృద్ధి కోసం స్వార్థంతో తిరుగుతారని కానీ ఆర్ కృష్ణయ్య ఉద్యమాలు, ప్రజల సమస్యల చుట్టూ, వాటి పరిష్కారాల కోసం తిరుగుతున్నాడన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, పేద ప్రజలు, ఉద్యోగులు, ఇలా అన్ని వర్గాల సమస్యలపై ఉద్యమాలు చేపట్టిన ఘనత కృష్ణన్నకే దక్కుతుదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బి.సి లిబరేషన్ టైగర్ ఫోర్స్ అధ్యక్షులు జి. రాజ్ గోపాల్ యాదవ్, జాతీయ బి.సి యువజన సంఘం ఉపాధ్యక్షులు కిశోర్ యాదవ్, నీల వెంకటేష్, కౌశిక్, వంశీ, బాలయ్య, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లి మార్కెట్‌లో చెట్టు కింద వైద్య సేవలు

బోయిన్‌పల్లి మారె ్కట్‌లో చెట్టు కింద సేవలు అందిస్తున్న హెల్త్ సూపర్

కంటోన్మెంట్,మే 13 ప్రభాతవార్త్: కంటోన్మెంట్ నియోజకవర్గం బోయిన్‌పల్లి మార్కెట్ యార్డులో ఆరోగ్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన కేంద్రంలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో హెల్త్ సూపర్ వైజర్ చెట్టు కింద వైద్యపరీక్షలు చేస్తూ సేవలు అందిస్తుంది. దేశంలో అతి పెద్ద కూరగాల మార్కెట్ యార్డుగా పేరొందిన బోయిన్‌పల్లి మార్కెట్ యార్డులో లక్షలాది రూపాయలు వెచ్చిం చి ఏర్పాట్లు చేసిన ఆరోగ్య ఉప కేంద్రం అందుబాటులో లేక పోవడంతో మార్కెట్‌లో పనిచేస్తున్న కూరగాయల వ్యాపారులు, హమాలీలు, మార్కెట్ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు హెల్త్ సెంటర్ లేక పోవడంతో అక్కడ కెటాయించిన హెల్త్ సూపర్ వైజర్ మార్కెట్ యార్డు బయట చెట్టుకిందనే కూర్చొని ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తుంది. ఇప్పటికైనా మార్కెట్ ఉన్నతాధికారులు, పాలక మండలి చైర్మన్ ఆనంద్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని మూసి ఉన్న హెల్త్ సెంటర్‌లో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని పలువురు విజ్ఞప్తి చేసుస్తున్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలని హన్మంత్‌రెడ్డిని కలిసిన ప్రజలు

హన్మంత్‌రెడ్డిని సత్కరించిన ప్రజలు

పేట్ బషీరాబాద్, మే 13, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132 డివిజన్ జీడిమెట్ల పరిధిలోని ప్రాగటూల్స్ వారు 32 సంవత్సరాలుగా అక్కడ 119 ఇండ్లకు పైగా నిర్మించుకున్నారు. ప్రస్తుతం అక్కడ నీటి సమస్యను తొలగించాలని మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమర్, ప్రసాదా రావు, రామ్ బాబు, వి. సుదర్శన్ రెడ్డి, బల్ రెడ్డి, ఎల్. సుదర్శన్ గౌడ్, పరమేశ్వర్ రావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మకుంటను సందర్శించిన స్థానిక మహిళలు

హైడ్రా చేపడుతున్న బతుకమ్మకుంట అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న అంబర్‌పేట మహిళలు

హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త: మాజీ పిసిసి అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు చొరవతో అంబర్పేట్ నియోజకవర్గంలోని బతుకమ్మ కుంట పునర్నిర్మాణ పనులను హైడ్రా చేపడుతుండడం పట్ల స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఇన్నాళ్ళకి స్థానిక మహిళలు తాము బతుకమ్మ పండుగ రోజున పడే ఇబ్బందులు దూరమయ్యాయని, ఆనందాన్ని వ్యక్తం వ్యక్తం చేశారు.బతుకమ్మకుంటకు స్థానిక ప్రజలకు ఉన్న అనుబంధాన్ని వారు గుర్తుచేసుకున్నారు. గతంలో బతుకమ్మకుంటలో బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు సంబరంగా జరుపుకునేవారని గుర్తుచేశారు. ఇన్నాళ్లకు వచ్చే బతుకమ్మ పండుగను ఈ బతుకమ్మ కుంటలో వైభవంగా జరుపుకునే విధంగా హైడ్రా పనులను వేగంగా జరుగుతుండడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు,హైడ్రా కమిషనర్ రంగనాథన్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కల్వకుంట్ల కవిత విదేశాలలో బతుకమ్మను ఆడారు కానీ భాగ్యనగరంలో ఉన్న ఈ బతుకమ్మకుంటను పట్టించుకోలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు దేవిరెడ్డి విజితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

జగద్గిరిగుట్ట, మే 13, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. మంగళవారం 126 జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ లో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పరిచామని, చేసిన అభివృద్ధిని చూసే నన్ను మూడవ సారి భారీ మెజారిటీ గెలిపించిన మీకు ఎల్లవేళలా కృతజ్ఞుడనై ఉంటానని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా భూదేవి హిల్స్‌తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు బాబు గౌడ్, విఠల్, శశిధర్, జైహింద్,

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే వివేకానంద

తిరుమల్ రెడ్డి, మల్లా చారి, తిరుపతి, దినేష్, సత్యనారాయణ, మెట్ల శ్రీను, ఎర్ర లక్ష్మయ్య, బ్రహ్మానంద చారి, మహంకాళి, వెంకటేష్, అజం, ప్రభాకర్, ఆంజనేయులు, నాగరాజు, ముంతాజ్, నవీన్, రాజు, సురేష్, మధు, సోమయ్య, తారా సింగ్, మహిళా నాయకురాలు త్రివేణి, మంజుల, పార్వతీ, పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు బాలకృష్ణ, భూదేవి హిల్స్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పోటీ ప్రపంచంలో వృద్ధిలోకి రావాలంటే తగిన నైపుణ్యాలు పెంచుకోవాలి

-తెలంగాణ యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ విఎల్‌విఎస్ఎస్.సుబ్బారావు

చిక్కడపల్లి, మే 13 ప్రభాతవార్త: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు సిద్దంగా ఉండాలంటే తగిన నైపుణ్యాలు పెంచుకోవాలని తెలంగాణ యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ విఎల్‌విఎస్ఎస్.సుబ్బారావు అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో 'తెలంగాణలో ఒక దృక్పథ నైపుణ్యం ఇంటిగ్రేటెడ్ విద్య"అంశంపై సదస్సు జరిగింది. విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ సరోజా వివేక్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ విఎల్‌విఎస్ఎస్.సుబ్బారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన స్కిల్ ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ వర్సిటీ ద్వారా యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాల్లో ముఖ్యపాత్ర పోషిస్తాయని చెప్పారు. డా. సరోజ వివేక్ మాట్లాడుతూ నేటి సమాజంలో స్కిల్ ఆధారిత విద్య

తెలంగాణ యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ విఎల్‌విఎస్ఎస్.సుబ్బారావును సత్కరించిన దృశ్యం

అత్యవసరమని, ప్రతి విద్యార్థి నైపుణ్యాలు నేర్చుకొని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉండేలా విద్యను అలవాటు చేసుకోవాలని అభిప్రాయపడ్డారు.కార్యక్రమ ఈ కార్యక్రమంలో రమణకుమార్, విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్, హెచ్.ఓ.డీలు, అధ్యాపక బృందం, పెద్దఎత్తున పాల్గొని సెషన్ ను విజయవంతంగా ముగించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు : ఎస్ఈ సోమిరెడ్డి

చార్మినార్,మే 13 ప్రభాతవార్త : విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండ అన్ని ఏర్పాట్లు చేశామని టిజిఎస్‌పిటిసిఎల్ ఎస్ఈ సోమిరెడ్డి అన్నారు.మిస్ వరల్డ్ హెరిటేజ్ వాక్ సందర్భంగా ఎస్ఈ సోమిరెడ్డి మంగళవారం విద్యుత్ శాఖాధికారులతో చార్మినార్,కిల్వత్ ప్రాంతాలలో పర్యంటించి విద్యుత్ ఏర్పాట్లను పరిశీలించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చార్మినార్ వద్ద జరిగిన మిస్ వరల్డ్ 2025 హెరిటేజ్ వాక్‌ను పురస్కరించుకుని అన్ని ఏర్పాట్లు చేశామని పాతబస్తీ రహదారులలో ఇబ్బందిగా ఉన్న కేబల్ వైర్లను తొలగించామని తెలిపారు.టిజిఎస్‌పిడిసిఎల్ చార్మినార్ డిఈ ఎం.శ్రీధర్,చార్మినార్ ఎడిఇ సయ్యద్

కార్యక్రమంలో పాల్గొన్న టిజిఎస్‌పిటిసిఎల్ ఎస్ఈ సోమిరెడ్డి,చార్మినార్ డిఇ ఎం.శ్రీ ధర్,చార్మినార్ ఎడిఈ సయ్యద్ మక్సూద్

మక్సూద్‌తో పాటు పలువురు విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతీని ప్రతిబింబించేవి కళలు, శాస్త్రీయ నృత్యరీతులే

-కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ బిడిఎల్ సిఎండి ఆత్మకూరి మాధవరావు

చిక్కడపల్లి, మే 13 ప్రభాతవార్త: ఉన్నతమైన భారతీయ సంస్కృతీని ప్రతిబింబించే మన కలలను, శాస్త్రీయ సంగీత నృత్య రీతులను పరిరక్షించి భావితరాలకు అందజేయాలని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ భారత్ డైనమిక్స్ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆత్మకూరి మాధవ రావు అన్నారు. మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నవ్య నాటక సమితి, అన్నమాచార్య మిషన్‌ల సంయుక్తాధ్వర్యంలో శ్రీ తాళ్లపాక అన్నమాచార్య 617వ జయంతి కార్యక్రమమానిక ముఖ్యఅతిథిగా మాధవరావు హాజరై ప్రముఖ సంగీత విద్వాంసులు బ్రహ్మశ్రీ డాక్టర్ తాడేపల్లి లోకనాథ శర్మ ను "అన్నమాచార్య సంకీర్తనా గాన నివుణ" బిరుదుతో సత్కరించి ప్రసంగించారు. వోక దేశం గుర్తింపు కళలు సంస్కృతి అని అన్నారు. అలాంటి కళలను పరిరక్షిస్తూ ప్రచారం చేస్తున్న లోకనాథ్ శర్మ దేశానికి గర్వకారణం అని ప్రశంసించారు. ముందుగా సంగీత కళాకారులు డాక్టర్ వై. రమాప్రభ, ద్విభాష్యం వి. ఎస్. ఎన్. మూర్తిల శిష్య బృందం అన్నమాచార్య సంకీర్తనా గానం పెరిట అన్నమయ్య కీర్తనలను ఆలపించి సభికులను అలరించారు. అనంతరం నృత్య గురువు సీతాప్రసాద్ లక్ష్మి బృం

ప్రముఖ సంగీత విద్వాంసులు బ్రహ్మశ్రీ డాక్టర్ తాడేపల్లి లోకనాథ శర్మ ను "అన్నమాచార్య సంకీర్తనా గాన నివుణ" బిరుదుతో సత్కరిస్తున్న కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ బిడిఎల్ సిఎండి ఆత్మకూరి మాధవరావు

దమ్ (కొత్తగూడెం) "అన్నమయ్య కథ" సంగీత నృత్య రూపకాన్ని కను విందుగా ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలను పొందారు. వేదిక పై ఖజానా మరియు లెక్కల శాఖ ఉప సంచాలకులు జి వసుంధర గోదాలక్ష్మి చంద్ర శేఖర్ ధనుంజయ రాజిత్ ఆకుల ఆచార్య ఫణీంద్ర తదితరులు పాల్గొనగా వెమరాజు విజయ కుమార్ కార్యక్రమ పర్యవేక్షణ చేశారు నిర్వాహక సంస్థల ప్రతినిధులు వేమరాజు విజయ కుమార్, కామిశెట్టి గోదాలక్ష్మి, నిష్టల సుధామాల తదితరులు పాల్గొన్నారు.

మాతృదినోత్సవ సభ

చిక్కడపల్లి, మే 13 ప్రభాతవార్త: తెలంగాణ స్త్రీ సేవా సంస్థ అధినేత శోభాపేరిందేవి ఆధ్వర్యంలో సోమవారం మాతృదినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక ఎస్ ఆర్ వృద్ధాశ్రమంలో వందలాది మంది వృద్ధులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారికి ఆరోగ్యానికి అవసరమైన అంశాలను వివరించడానికి యోగా గురువు శ్రీదేవి భారత్ యోగాచే యోగా కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ నృత్యకళాకారిణి యసశ్వి, రీతేష్ భరత నాట్య, భరతనాట్యం, ఆశ్రమ సభ్యులను అడుగులు వేయించారు. విజయ్‌చంద్ర పుల్ జాల, శ్రీలక్ష్మి తెలంగాణ స్త్రీ సేవా సంస్థ సంస్థ ద్వారా వంద మంది పెద్దలకు అన్నదానం జరిగింది. కార్యక్రమంలో అధ్యక్షులు రచయిత్రి డా.గురజాడ శోభా పేర్ని దేవి కార్యదర్శి శ్రీమతి డీ హేమలత, కోశాధికారి శ్రీమతి శైలజ, అరుణ, శ్రీ వల్లి,లలిత రామస్వామి, నాగమణి పాల్గొని మాతృదినోత్సవ కార్యక్రమాన్ని రక్తి కట్టిం చారు.

పురోహితులకు నూతన వస్త్రాల పంపిణీ

చిక్కడపల్లి, మే 13 ప్రభాతవార్త: శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి ఆధ్వర్యంలో విద్యానగర్‌లో పురోహితులకు బుద్ధపూర్ణిమ సందర్భంగా నూతన వస్త్రాలు, ఇతర వస్తూవులను అందించే కార్యక్రమం జరిగింది. ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో పేదలకు, అర్చకులకు వీటిని అందించడం సంప్రదాయంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం పూర్వీకులు అందించిన సనాతన ధర్మం, ఆచారాలను ముందు తరాలకు తెలియజేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో వేణు గీతిక, రమణ, ముక్కమాల భవాని, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్లు అయినా అల్మాస్‌గూడ కుంటల సుందరీకరణ పూర్తి కాదా: నవారు మల్లారెడ్డి

సరూర్‌నగర్, మే 13 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడలో దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం చేపట్టిన కోమటికుంట, పోచమ్మకుంట సుందరీకరణ పనులను నేటికీ పూర్తి చేయలేకపోవడం శోచనీయమని కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, 24వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ నవారు మల్లారెడ్డి ఆరోపించారు. పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన అసంపూర్తి దశలో ఉన్న కుంటల స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరీకరణ పనులు ప్రారంభించి సుమారు నాలుగు సంవత్సరాలు దాటినా సంబంధిత కాంట్రాక్టర్ ఇప్పటికీ పనులు పూర్తి చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. అయితే తాము కాం గ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల క్రితమే కోమటికుంట, పోచమ్మ కుంటలకి సంబంధించిన సుందరీకరణ పనులు సక్రమంగా జరగడం లేదనీ.. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా స్థానిక ప్రజాప్రతినిధులతో కుమ్మక్కై అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి వినతి పత్రం సమర్పించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ రెండు కుంటలకు సంబంధించిన సుందరీకరణ పనులకు ఎంత మొత్తం నిధులు కేటాయించారు.. కాంట్రాక్టర్‌కు ఇప్పటి వరకు ఎంత మేర బిల్లులు చెల్లించారు.. అనే దానిపై తాము అడిగితే కార్పొరేషన్ అధికారులు స్పందించడం లేదని మల్లారెడ్డి ఆరోపిం చారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల శివారు ప్రాంతాల్లో ఉన్న చెరువులు, కుంటలను కాపాడాలని కృతనిశ్చయంతో ఉన్నందున తాము ఇక్కడి చెరువులు, కుంటల పరిస్థితిని ప్రభుత్వానికి నివేదించ నున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇక్కడి చెరువులు, కుంటల సుందరీకరణ పనులను స్థానిక ప్రజాప్రతినిధి, అధికారులు పూర్తి చేయించలేని పరిస్థితిలో ఉన్నందున తాము కాంగ్రెస్ పార్టీ తరపున బాధ్యత తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు అల్మాస్‌గూడ కోమటి కుంట, పోచమ్మ కుంటల అసంపూర్తి పనులైన సుందరీ కరణ, వాకింగ్ ట్రాక్ తదితర వాటిని ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా త్వరితగతిన పూర్తి చేసేలా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి అదే విధంగా జిల్లా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబులను కోరతామని మల్లారెడ్డి వెల్లడించారు.

క్రీడలు యువత, ఫిట్‌నెస్ ఉన్నవారికే పరిమితం కాకూడదు

-అన్ని వయస్సుల వాళ్లు పోటీల్లో పాల్గొనాలి
-భారత బాడ్మింటన్ కోచ్ పుల్లెంల గోపీచంద్

హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త: హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ (హైసియా) నిర్వహించిన నగరంలోని అతిపెద్ద ఇంటర్ కార్పొరేట్ స్పోర్ట్స్ టోర్నమెంట్ 202425లో ఇన్ఫోసిస్ ఓవరాల్ చాంపియన్‌షిప్ సొంతం చేసుకుంది. టీసీఎస్ రన్నరప్‌గా నిలవగా, సింక్రోనీ మూడో స్థానం సాధించింది. గచ్చిబౌలిలోని ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో భారత బ్యాడ్మింటన్ జాతీయ కోచ్ పుల్లెల గోపీచంద్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అవార్డులు అందజేశారు. ఇన్ఫోసిస్ గచ్చిబౌలి వీపీ, డీసీ హెడ్ రఘు బొడ్డుపల్లి, హైసియా అధ్యక్షుడు ప్రశాంత్ నందెల్ల కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ క్రీడలు యువత, ఫిట్‌నెస్ ఉన్నవారికే పరిమితం కాకూడదని, అన్ని వయసుల వారూ పాల్గొనే సంబరంగా మారాలని అభిప్రాయపడ్డారు. రాబోయే సంవత్సరాల్లో ఈ టోర్నమెంట్‌ను మరింత విస్తృతం చేసి, అందరినీ కలుపుకునేలా నిర్వహించాలని హైసియాను కోరారు. 2024 సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు జరిగిన ఈ టోర్నమెంట్‌లో 60 హైసియా సభ్య కంపెనీల నుంచి 2 వేల మందికి పైగా ఉద్యోగులు 15 క్రీడల్లో పోటీపడ్డారు. ఇన్ఫోసిస్ ఎస్‌టీపీ, ఎస్ఈజెడ్ క్యాంపస్‌లలో జరిగిన

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న బ్యాడ్మింట్ కోచ్ పుల్లెంల గోపీచంద్

ఈ ఈవెంట్‌లో 270కి పైగా జట్లు పాల్గొని నగరంలోనే అతిపెద్ద క్రీడా వేడుకగా నిలిచింది. క్రికెట్ లో అత్యధికంగా 42 జట్లు పోటీపడ్డాయి. పురుషుల క్రికెట్ లో రియల్‌పేజ్ విజేతగా నిలవగా, ఇన్ఫోసిస్ రన్నరప్, టీసీఎస్ తృతీయ స్థానాలు సాధించాయి. మహిళల బాక్స్ క్రికెట్ లో జేపీ మోర్గాన్ ట్రోఫీ నెగ్గగా, సింక్రోనీ రన్నరప్‌గా నిలిచింది. బ్యాడ్మింటన్‌లో ఇన్ఫోసిస్ (విజేత), టీసీఎస్ (రన్నరప్), కబడ్డీలో ఇన్ఫోసిస్ (విజేత), హెచ్ఎస్‌బీసీ (రన్నరప్), క్యారమ్స్‌లో ఇన్ఫోసిస్ (విజేత), హెక్సాగన్ (రన్నరప్), చెస్ లో టీసీఎస్ (విజేత), డి.ఇ.షా (రన్నరప్) సత్తా చాటాయి. ఇతర పోటీల్లో ఇన్ఫోసిస్ (బాస్కెట్‌బాల్), టీసీఎస్ (టేబుల్ టెన్నిస్), సింక్రోనీ (స్నూకర్),ఏడీపీ (పూల్),ఇన్ఫోసిస్ (స్క్వాష్), సింక్రోనీ (ఫుట్‌బాల్),ఒరాకిల్ (త్రోబాల్), డి.ఇ.షా(టెన్నిస్) విజేతలుగా నిలిచాయి.

'గోమాత శతకం గ్రంథావిష్కరణ

చిక్కడపల్లి, మే 13 ప్రభాతవార్త: రాబోయే తరాలకు సనాతన ధర్మాలతో పాటు గోవు ఆవశ్యకత, గో సంరక్షణ శతకాలను తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్ అన్నారు. సాధన సాహితీస్రవంతి ఆధ్వర్యంలో జరిగింది. ఇది 40వ శతకం కావడం విశేషం. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య టి.గౌరీశంకర్ హాజరై ఆవిష్కరించి గ్రంథాన్ని గోమాత సేవాట్రస్ట్ చైర్మన్ లక్ష్మణరేఖ డాక్టర్ గోపాలకృష్ణకు అంకితమిచ్చి ప్రసంగించారు. డాక్టర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ నేటి తరానికి గోవు ఆవశ్యకత, గో సంరక్షణ వైవిశిష్ట్యంపై అవగాహన కలిగించాలన్నారు. విద్యార్థులకు గోమాత శతక పద్యపోటీలను నిరన్వహించాలన్నారు.కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఎర్రాప్రగడ మల్లికార్జునరావు, ఆర్.విశ్వేశ్వరరావు, అంకితస్వీకర్త డాక్టర్ ఎన్.గోపాలకృష్ణ, సాధన నర్సింహాచార్య పాల్గొనగా సభకు ప్రముఖ గాయకుడు చింతలపాటి సురేశ్ గోసేవ రాగమా లికను ఆలపించారు.

మన సైనిక సత్తా ప్రపంచానికి తెలిసింది

-బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గానుగపాటి సూర్యనారాయణ శర్మ

చిక్కడపల్లి, మే 13 ప్రభాతవార్త: ఆపరేషన్ సిందూర్‌తో మన సైనిక సత్తా ప్రపంచానికి తెలిసిందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గానుగపాటి సూర్యనారాయణ శర్మ అన్నారు. ఎంచుకున్న లక్ష్యాలను వంద శాతం గురితప్పకుండా పేల్చివేయటం భారత సైన్యానికే సాధ్యమైందన్నారు. దాడులకు ఎంచుకున్న లక్ష్యాన్ని విమానాలను గాని, సైనికులను గాని నష్టపోకుండా నూటికి నూరు శాతం సాధించటం ద్వారా సైన్యం తన సత్తాను నిరూపించుకుందని చెప్పారు. తక్కువ సమయంలో మనం అనుకున్నది సాధించినట్లు తెలిపారు. రఫేల్, తేజస్ యుద్ధ విమానాలపై అవగాహన ఉందని, . శ్రీనగర్, అవంతీపొరా, పఠాన్కోట్, అమృత్సర్, ఆదంపూర్, అంబాలా, బఠిండా తదితర ప్రాంతాల్లో విధులు నిర్వర్తించారని, భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు, తాజాగా కాల్పుల విరమణకు అవగాహన కుదరటంపై, మనపై పాకిస్థాన్ అసత్యాలు ప్రచారం చేసిందన్నారు. పాకిస్తాన్‌కు దేశానికి పోరాడే సత్తా లేదని, తన బలహీనత బయటపడకుండా ఉండాలంటే త్వరగా ఒక పరిష్కారం కావాలన్నారు. . ఉద్రిక్తత ఎంత ఎక్కువ కాలం కొనసాగితే ఆ దేశానికి అంత ఎక్కువ నష్టం అని, . అందుకే కాల్పుల విరమణకు పాకిస్తాన్ తొందరపడిందని, ఆ దేశానికి గట్టి గుణపాఠం చెప్పటమే మన ప్రధానోద్దేశం. దాన్ని సాధించామని, కాబట్టి ఇంకా సాగదీయాల్సిన అవసరం లేదు. అందుకే ఒప్పందం కుదిరే అవకాశం ఏర్పడిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా భారత ఆర్మీకి పూర్తి అధికారాలు ఇవ్వడం జరిగిందని, పాక్ ఒక్క బుల్లెట్ ప్రయోగిస్తే మనవైపు నుంచి గుండ్ల వర్షం కురిపించండని స్పష్టంగా ఆదేశాలివ్వడం జరిగిందన్నారు.

శివాజీనగర్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే తలసాని

మారేడ్‌పల్లిలో కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

కంటోన్మెంట్,మే 13 ప్రభాతవార్త : ప్రజలకు లబ్ధి చేకూర్చే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 9 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను తలసాని చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద,మధ్య తరగతి కుటుంబాలకు చెందిన అడ బిడ్డల పెళ్లికి తల్లిదండ్రులకు భారం పడకుండా తెలంగాణ తొలి సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో ప్రతి ఏటాలక్షలాది మంది ప్రయోజనం పొందుతున్నారన్నారు. కేసిఆర్ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట కార్పోరేటర్ మహేశ్వరీ, మాజీ కార్పోరేటర్ శేషుకుమారి, బిఆర్ఎస్ నాయకులు సురేశ్, శ్రీహరి,నరేందర్, శేఖర్, హారీఫ్, చౌహాన్, నరిసింహా, బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి : కార్పొరేటర్ జితేందర్‌నాథ్

రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్

అల్వాల్, మే 13 ప్రభాతవార్త: అభివృద్ధిని ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకుని వెళుతున్నామని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని హనుమాన్ టేక్డీలో 9లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయనున్న బిటి రోడ్డు పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. అభివృద్ధికి ప్రజలు సహకరించాలని జితేందర్‌నాథ్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : జంపనప్రతాప్

1వ వార్డు పెన్షన్‌లైన్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్,మే 13 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. మంగళవారం 1వ వార్డులోని బోయిన్‌పల్లి పెన్షన్‌లైన్ ప్రాంతాల్లో ఆయన పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను, హెల్త్,ఇంజనరింగ్, సిఈఓలో పరిశీలించిన సత్వ రమే పరిష్కారం లేదన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను త్వరిత గతిన పరిష్కరించాలని సిఈఓ మధుకర్ నాయక్ దృష్టికి తెస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యమ నేత ఈటలపై నోరు జారితే ఊరుకునేది లేదు
-మాధవరం కాంతారావు

మీడియాతో మాట్లాడుతున్న మాధవరం కాంతారావు

కెపిహెచ్బి కాలనీ, మే 13, ప్రభాతవార్త

మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్‌పై కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు తీవ్రంగా ఖండించారు. మంగళవారం కూకట్పల్లి అసెంబ్లీ బిజెపి కార్యాలయంలో అయన మాట్లాడుతూ ఈటెల రాజేందర్‌పై మాట్లాడే అర్హత జగ్గారెడ్డికి లేదని, సుమారు ఐదు సంవత్సరాల క్రితం బాచుపల్లిలోని మేడికుంట ఎఫ్.టీ.ఎల్ పరిధిలో నిర్మించిన రెండు అపార్టుమెంట్లు ఒక కమ్యూనిటీ హాల్ వస్తుందని ఆరోపిస్తూ ఆ అపార్ట్మెంట్‌లలో నివసిస్తున్న దాదాపు 80 కుటుంబాలను ఖాళీ చేయమని ఎం.ఆర్.ఓ. ఆదేశించడాన్ని వ్యతిరేకిస్తూ, ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న ఈటల రాజేందర్‌పై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు వారి కుసంస్కారానికి నిదర్శనమని అన్నారు. నాడు జగ్గారెడ్డి, పిసీసి అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా కాంతారావు గుర్తు చేశారు. కాంగ్రెస్ హైకమాండ్ సైతం అపాయింట్మెంట్ ఇవ్వడం లేదని, కూరలో కరివేపాకులా తయారైన తన పరిస్థితిని నుండి బయటపడడానికే రేవంత్ రెడ్డిని ప్రసన్నం చేసుకోవడానికి జగ్గారెడ్డి ఇలాంటి నాటకాలు ఆడుతున్నాడని దుయ్యబట్టారు. ఉద్యమ నేత ఈటెల రాజేందర్‌పై నోరు జారితే సహించబోమని వాటి పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని ఈ సందర్భంగా కాంతారావు హెచ్చరించారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, సూర్యరావు, నాగరాజు, బిజెపి, బిజెవైయం నాయకులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ఉత్తమ ప్రదర్శన

కరాటే పోటీల్లో గెలుపు పొందిన విద్యార్థులు

గన్‌ఫౌండ్రి,మే 13ప్రభాతవార్త: అంతర్జాతీయ కరాటే పోటీల్లో అబిడ్స్‌లోని సుజాత హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి సత్తాచాటారు. ఈనెల 9వ తేది నుంచి 11 వరకు మలేసియాలో నిర్వహించిన21వ అంతర్జాతీయ ఒకిసవాగాజు/ఆర్‌వైయు ఇపో సిటి ఒపెన్ కరాటే చాంపియన్ షిప్‌లో పోటిల్లో సుజాతహైస్కూల్‌కు చెందిన 3వ తరగతి విద్యార్థిని చత్రిక సిర్రా,7వ తరగతి విద్యార్థి ఎం.ఇతన్‌రాజ్‌లు కరాటే కోచ్‌వైఆర్.శివకుమార్ నేతృత్వంలో పోటీల్లో పాల్గొన్ని అత్యద్భుతమైన ప్రదర్శన కనబర్చి చేరోక బ్రౌంజ్ పథకాన్ని సాధించారు. ఫ్రిట్జ్ వెంధ్లాండ్ స్థాపించిన ప్రపంచ కరా సమాఖ్య అధ్యక్షులు,మలేషియా పార్లమెంట్ సభ్యులు వియాచెస్లవ్ టిమోఫీన్ ముఖ్య అతిథిగా విచ్చేసి అంతర్జాతీయ ఒకినావాగోజెలు బహుమతులను అందచేశారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

కూకట్ పల్లిలో వరద బీభత్సం...

-హైడ్రా తడబాటు పనుల కారణంగా ఇళ్లలోకి వర్షపు మీరు..

కెపిహెచ్బి కాలనీ, మే 13, ప్రభాతవార్త

సోమవారం రాత్రి ఒక్కసారిగా కురిసిన వర్షానికి కూకట్ పల్లి ప్రాంతంలో భారీగా నీటి నిల్వలు ఏర్పడి ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. వర్షం తక్కువగానే ఉన్నప్పటికీ, రోడ్లన్నీ చెరువులాగా మారీ వరద నీరు ఇళ్లల్లోకి వచ్చి ఇంట్లోనీ వస్తు సామాగ్రి అన్ని పాడైపోయాయి. వరద నీరుతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు ఘటన స్థలానికి వెళ్లి ప్రజలను పరామర్శించారు. బియ్యంతో పాటు వంట సామాగ్రి అన్ని పాడైపోవడంతో నష్టపోయిన కుటుంబానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆర్థిక సహాయం ఇచ్చి ఆసరాగా నిలిచారు. అనంతరం రాజేశ్వర రావు మాట్లాడుతూ ఈ పరిస్థితికి ప్రధాన కారణం హైడ్రా అన్నారు. ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా చెరువు పనులను ప్రారంభించడమేనని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోకపోవడం చెరువులోని మట్టిని తవ్వి గుట్టలుగా పోయడం వల్ల డ్రెయినేజీ వ్యవస్థ నిలిచిపోయిందనీ పేర్కొన్నారు. ప్రజల జన జీవనం అతలాకుతలమైందనీ వారు తెలియజేశారు. స్థానిక పాలకులు, జీహెచ్ఎంసీ అధికారులు తక్షణమే స్పందించి హైడ్రా పనుల సమర్థవంతమైన నిర్వహణకు చర్యలు తీసుకోవాలని,

కూకట్‌పల్లి ప్రాంతంలో పర్యటిస్తున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

వర్షాకాలం ముందు డ్రైనేజ్ వ్యవస్థను పునరుద్ధరించాలని రాజేశ్వరరావు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు ప్రమాదంలో పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని సూచించారు. అలాగే చెరువుల సుందరీకరణ పనులను మేము స్వాగతిస్తున్నాము కానీ పట్టాలు కలిగిన రైతులు భూములు నష్టపోతున్న సందర్భంగా వారికి తగిన నష్టపరిహారం అందించాలని ఆ తర్వాత పనులు ప్రారంభిస్తే బాగుండేదని వడ్డేపల్లి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్నపల్లి సూర్యారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, డివిజన్ నాయకులు దుర్గాప్రసాద్ రావు శంకర్ రెడ్డి, విశాల్, సాగర్, క్రాంతి కుమార్ అశోక్, నల్లచెరువు రైతు కుటుంబలు, వెంకట్రావు నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు వసూల్ చేస్తున్న యూట్యూబ్ విలేకర్లపై చర్యలు తీసుకోవాలి : జై బీమ్ సంఘం

తుకారాంగేట్ సిఐని కలిసిన అడ్డగుట్ట జై బీమ్ సంఘం ప్రతినిధులు

అడ్డగుట్ట,మే 13 ప్రభాతవార్త:

అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో మీడియా ప్రతినిధులమని నిబంధనలకు విరుద్ధంగా అమాయక ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని అడ్డగుట్ట జై బీమ్ మాల సంఘం ప్రతినిధులు మంగళవారం తుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అడ్డగుట్ట తుకారాంగేట్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారంతా మధ్య తరగతికి చెందిన వారు తమ ఇండ్లను కట్టుకోవాలన్నా, బోర్లు వేసుకోవాలన్నా కొంత మంది యూటూబ్ ఛానల్ విలేకర్లమని బెదిరిస్తూ దౌర్జాన్యంగా వారి నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆయన దృషష్టికి తెచ్చారు. అదే విధంగా బోర్‌వెల్స్ వేసుకునే వారికి తక్షణమే అనుమతి ఇవ్వాలని మారేడ్‌పల్లి తహశీల్దార్ బీమయ్య గౌడ్‌కు విజ్ఞప్తి చేశారు. విలేకర్లమని చెబుతూ పేద ప్రజల నుంచి డబ్బులు వసూల్ చేసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు, రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అడ్వైజర్ నక్క మధు, అధ్యక్షులు ఆర్.మల్లేశ్, అమర్, శివకుమార్,రవి, ప్రసన్న లక్ష్మి, రమేశ్ బాబు, రమాదేవి, కోటేశ్వర్ రావ్, రామలీలా తదితరులు పాల్గొన్నారు.

కోలన్ హన్మంత్ రెడ్డి చొరవతో పనులు ప్రారంభం

హన్మంత్‌రెడ్డిని సత్కరించిన స్థానిక ప్రజలు

నిజాంపేట్, మే 13, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది గురవడంతో గత నెల కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన హన్మంత్‌రెడ్డి వెంటనే సదురు కమీషనర్‌తో మాట్లాడి స్పెషల్ ఫండ్స్ ద్వారా మంజూరు చేయించి మంగళవారం డ్రైనేజీ పనులను ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం బస్తి వాసులు హర్షం వ్యక్తం చేస్తూ హన్మంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, డివిజన్ టి సాయి రాజ్, శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్‌మల్కాజ్గిరి యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఏరోళ్ల విష్ణు, శ్రీశైలం, వీరేష్, గంగాధర్, ఎండి ఫరీద్, ఎండి అలీ, ఎండి ముజుబ్, కాబ్రల్, లక్ష్మి నారాయణ, రామ, నవ్య, చిన్న సాయిలు పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్‌లో బిటి రోడ్డు పనులు ప్రారంభం

బిటి రోడ్డు పనిని ప్రారంభిస్తున్న దానం నాగేందర్, మహాలక్ష్మీరామన్‌గౌడ్

సైఫాబాద్, మే 13 ప్రభాతవార్త:

ఖైరతాబాద్ నియోజకవర్గలోని హిమాయత్‌నగర్ డివిజన్ లోని స్ట్రీట్ నెంబరు 1లో స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మిరామన్‌తో కలిసి 36 లక్షలతో నిర్మించనున్న నూతన బిటి రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో లిబర్టి వద్దగల టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సోవాలు జరగున్నాయని, ఈ సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారిని పురవీధుల్లో వివిధ వాహనాలపైన ఊరేగించనున్నారని తెలిపారు. ఊరేగింపులకు ఏలాంటి ఆటంకం లేకుండా ముందు జాగ్రత్త చర్యగా రోడ్డు పనిని ప్రారంభించామన్నారు. త్వరలో హిమాయత్‌నగర్‌లోని అన్ని వీధుల్లో నూతన రోడ్లు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే

అత్తాపూర్ మే 13,ప్రభాతవార్త :

రాజేంద్రనగర్ పరిధిలోని మాణిక్యమ్మ కాలనీ నివాసి దేశాపాల్ భూపాల్ సోషల్ సర్వీస్ లో అపారమైన అనుభవం కల్గిన వారని ప్రస్తుతం న్యాయవాది పనిచేస్తున్న వారిని ఆర్టిఐ కమీషనర్ గా నియమించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లేఖ ద్వారా సిపారసు చేయగా భూపాల్ కి ఆర్టీఐ కమీషనర్ అవకాశం కల్పించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిని భూపాల్‌తో కలసిఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం
-సైనికులకు సంఘీభావంగా ర్యాలీ

అత్తాపూర్ మే 13,ప్రభాతవార్త :

ఆపరేషన్ సిందూర్‌తో మన సైనిక సత్తా ప్రపంచానికి తెలిసిందని బిజెపి మహిళ మోర్చా నేత ఉమామహేశ్వరి రెడ్డి పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న దేశ సైనికులకు సంఘీభావం తెలుపుతూ మంగళవారం జనతా వెల్ఫేర్ సొసైటీ ఉమామహేశ్వరి రెడ్డి ఆధ్వర్యంలో న్యూ ఫ్రెండ్స్ కాలనీ నుండి మహదేవ్ స్వీట్స్ మెయిన్ రోడ్డు వరకు భారీ ఎత్తున్న ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎంచుకున్న లక్ష్యాలను వంద శాతం గురితప్పకుండా పేల్చివేయటం భారత సైన్యానికే సాధ్యమైందన్నారు. ఆత్మస్థైర్యం. మనోధైర్యం కోల్పోకుండా దేశం కోసం పోరాడుచున్న సైనికులకు కృతజ్ఞతలు,అభినందనలు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశ రక్షణ కోసం తీసుకున్న నిర్ణయాలు మారవలే నివని మోడీకి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు,యువత,పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలి : కొంతం దీపిక



జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్‌తో సమావేశమైన కార్పోరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్,మే 13 ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని వెస్ట్ మారేడ్‌పల్లి నెహ్రూ నగర్ పార్కు ఆధునీకరణకు, మోడ్రన్ టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయాలని,సీనియర్ సిటిజన్లకు డే కేర్ గదిని ఏర్పాటు చేయాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక మంగళవారం జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్ దృష్టికి తెచ్చారు. అదే విధంగా మోండా మార్కెట్,మారుతీ వీధి ప్రాంతాల్లో ఉన్న టాయిలెట్స్‌ను మరమ్మత్తు చేయాలని, ఈస్ట్,వెస్ట్ మారేడ్‌పల్లి ప్రాంతాల్లో సీసీ రోడ్లను ఏర్పాటు చేయాలని ఆయన దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు అంజనేయులు చంద్రశేఖర్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు వెంకట్ రావ్, నర్సింగ్ రావ్,సురేందర్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో స్వర్ణ పతకం సాధించిన సాయి వర్ధన్

కంటోన్మెంట్,మే 13 ప్రభాతవార్త:

బిహార్‌లో ఈ నెల 13న జరిగిన ఖేలో ఇండియా శిబిరంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ కార్యాన ప్రాంతానికి చెందిన సాయివర్ధన్ (17) 89 కిలో వెయిట్ లిఫ్టింగ్ ఈవెంట్‌లో స్వర్ణ పతకాన్ని సాధించుకున్నారు. ఖేలో ఇండియా శిబిరంలో వెయిట్‌లిఫ్టింగ్‌లో స్వర్ణ పతకాన్ని సాధించుకున్న సాయివర్ధన్‌ను కంటోన్మెంట్ వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్, వికాసమంచ్ ప్రతినిధులు అభినందించారు.

నాలాలో పూడికతీత పనులు చేపట్టాలి: బిఆర్ఎస్ నేత ఆనంద్‌గౌడ్

గోషామహల్,మే13ప్రభాతవార్త: వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో వెంటనే నాలా,కచ్చా మోరీల పూడికతీత పనులు చేపట్టాలని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మునకుంట్ల ఆనంద్‌కుమార్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలోఆయన మాట్లాడుతూ మరో నెల రోజుల్లో వర్షా కాలం రానున్న నేపథ్యంలో గోషామహల్ నియోజకవర్గంలోకచ్చామోరీ,వర్షం నీటి కాలువలో పేరుకుపోయిన మట్టిని సక్రమంగా తొలగించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఆరోపించారు. సర్కిల్ 14 జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. వర్షకాలంలో ఏకదాటిగా గంట సేపు వర్షం కురిస్తే పరిస్థితి ఆద్వాన్నంగా మారుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. గంటసేపు వర్షం కురిస్తే రంగ్‌మహల్ చౌరస్తా,పత్తర్ కీమజీద్,గౌలిగూడటెలిఫోన్ ఎక్చేంజ్,తోఫ్‌ఖానా, ఉస్మాన్‌గంజ్, ఎంజెమార్కెట్ తదితర ప్రాంతాలు పూర్తిగా వర్షం నీటితో నిండిపోతాయన్నారు. ఇప్పటికైనా జోనల్ కమీషనర్ సర్కిల్ 14 జిహెచ్ఎంసి డిప్యూటి కమీషనర్,ఇంజనీరింగ్‌విభాగం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పూడికతీత పనులను చేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ విషయంపై పలు సార్లు సంబంధిత అధికారులకు వినతి పత్రాలు సమర్పించినట్లు తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలో పర్యటించి రోడ్లపై వరద నీరు ఎందుకు నిలిచిపోతుందనే విషయాన్ని అధ్యయనం చేసి,నాలా పూడికతీత, కచ్చామోరీల పూడికతీత పనులు వెంటనేచేపట్టేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జిహెచ్ఎంసి కమీషనర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామన్నారు.

బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

జగద్గిరిగుట్ట, మే 13, ప్రభాతవార్త

126 జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ నందు నూతనంగా మంగళవారం నిర్మించిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన నాభీశిలా (బొడ్రాయి) ప్రతిష్ట మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దయ ఉంటే అన్ని సమకూరుతాయని, అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వ ర్యాలతో జీవించాలన్నారు. అనంతరం భూదేవి హిల్స్‌లో నిర్వహించిన నాభీశిలా (బొడ్రాయి) ప్రతిష్టాపనలో బొడ్రాయి కి కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు బాబు గౌడ్, విఠల్, శశిధర్, జైహింద్, తిరుమల్ రెడ్డి, మల్లా చారి, తిరుపతి, దినేష్, సత్య

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నారాయణ, మెట్ల శ్రీను, ఎర్ర లక్ష్మయ్య, బ్రహ్మానంద చారి, మహంకాళి, వెంకటేష్, అజం, ప్రభాకర్, ఆంజనే యులు, నాగరాజు, ముంతాజ్, నవీన్, రాజు, సురేష్, మధు, సోమయ్య, తారా సింగ్, మహిళా నాయకురాలు త్రివేణి, మంజుల, పార్వతీ, పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు బాలకృష్ణ, భూదేవి హిల్స్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

రామచంద్రస్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం

కెపిహెచ్బి కాలనీ, మే 13, ప్రభాతవార్త

ఈ నెల 16న ఉదయం 10గంటలకు కూకట్‌పల్లి గ్రామంలో వేంచేసివున్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీ ప్రమాణ స్వీకరణ మహోత్సవానికి హాజరుకావాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీష్ గౌడ్ లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు కమిటీ సభ్యులతో కలిసి మంగళవారం ఆహ్వానించారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్‌ని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీష్ గౌడ్‌లను వారి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం నూతన కమిటీ సభ్యులు మాధవరం శ్రీనివాస రావు, మేకల సుదర్శ

బండి రమేష్‌ను సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు

న్, చెదురువల్లి శ్రీనివాస్ గౌడ్, ముసలి బాలరాజ్, చేరుకుల రాజు యాదవ్, అరిగే శ్రీనివాస్, అంకెనపల్లి రాము, రవీందర్ గౌడ్, తూర్పటి కృష్ణవేణి, విద్యాకల్పన, బాషుపాక నాగమణి తదితరులు పాల్గొని ఆహ్వానించారు.

పాతబస్తీలో పర్యటించిన జలమండలి అధికారులు

చార్మినార్ సమీపంలోని లాడ్‌బజార్‌లో హెచ్ఎండబ్ల్యుఎస్,ఎస్‌బి ఈడి మంకా మిత్తల్ పర్యటిస్తున్న దృశ్యం

చార్మినార్,మే 13 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ చార్మినార్ వద్ద మంగళవారం జరిగిన మిస్ వరల్డ్ 2025 హెరిటేజ్ వాక్ సందర్భంగా హెచ్ఎండబ్ల్యుఎస్,ఎస్‌బి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మంకా మిత్తల్ చార్మినార్, లాడ్‌బజార్,కిల్వత్,చౌమహల్లా ప్యాలెస్ ప్రాంతాలలో పర్యటించారు. చార్మినార్ వద్ద వాటర్ వర్క్స్ డ్రైనేజి వ్యవస్థను ఆయన పరిశీలించారు. డ్రైనేజి వ్యవస్థ గురించి వాటర్ వర్క్స్ అధికారులు ఆయనకు వివరించారు. లాడ్‌బజార్ రహదారిలో ఉన్న డ్రైనేజి మూత కప్పు ఇబ్బందిగా ఉన్నందున తొలగించి కొత్త మూత కప్పును ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కిల్వత్, లాడ్‌బజార్ ప్రాంతాలను ఆయన సందర్శించారు. వాటర్ పైపు లైన్లతో పాటు డ్రైనేజి వ్యవస్థ గురించి ఆయనకు అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్ (డిఒపి) అమరేందర్ రెడ్డి, హెచ్ఎండబ్ల్యుఎస్,ఎస్‌బి సిజి ఎం వినోద్ భార్గవ్. జనరల్ మేనేజర్ ఆర్.రామకృష్ణ,చందూలాల్ బారాదరి వాటర్ వర్క్స్ డిజిఎం అబ్దుల్ హకీం,మొగల్‌పుర వాటర్ వర్క్స్ డిజిఎం వెంకటేశ్వర్,ఫత్తర్‌గట్టి సెక్షన్ మేనేజర్ శివధర్‌రెడ్డి, దూద్‌బౌలి సెక్షన్ మేనేజర్ భాను ప్రకాష్ రెడ్డి,మేనేజర్ నజీర్ అహ్మద్,మిశ్రీగంజ్ సెక్షన్ మేనేజర్ ఖుద్దూస్‌తో పాటు పలువురు వాటర్ వర్క్స్ ఎఈలు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇండ్ల పట్టాల పంపిణీకి ప్రక్రియ : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్ రక్షణ శాఖ స్థలాల భూ బదలాయింపు ప్రక్రియపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,మే 13 ప్రభాతవార్త: రక్షణ శాఖ స్థలాల్లో సంవ

వేగవంతంగా అభివృద్ధి పనులు

- కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ

రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ

మలక్ పేట, మే 13, ప్రభాతవార్త: వేగవంతంగా అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు ముసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ పేర్కొన్నారు. ముసారాంబాగ్ డివిజన్ ఈస్ట్ ప్రశాంత్ నగర్ లో రూ.13 లక్షల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణం పనులను కాలనీ వాసులు, జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడ్జెట్ లేని కారణంగా పనులు ప్రారంభం కాలేదని, నూతన బడ్జెట్ విడుదల అయిందని, త్వరలో మూసారాంబాగ్‌లో నూతన రోడ్డు నిర్మాణం పనులను చేపట్టడం జరుగుతుందని వివరించారు. డివిజన్ ప్రజలకు మౌలిక సదుపాయాలని కల్పించడమే తమ లక్ష్యని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్ స్పెక్టర్ సత్తిరెడ్డి కాలనీ వాసులు, అంజయ్య, దుర్గాప్రసాద్, దాస్, సంతోష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే అహ్మద్ బలాల

జాబ్ మేళాలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల తదితరులు

మలక్ పేట ,మే 13, ప్రభాతవార్త: యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని మలక్ పేట నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. మలక్ పేట ఆఫీసర్స్ మెస్ లో ఎమ్మెల్యే బలాల ఆధ్వర్యంలో వివిధ సంస్థల సహకారంతో ఏర్పాటు చేసిన గ్రాండ్ జాబ్ మేళాలను ఎమ్మెల్యే అహ్మద్ బలాల ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. జాబ్ మేళాలో ఎంపికైనపలువురు యువతకు ఆఫర్ లెటర్లను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సలాం షాహిద్ ,మినాజుద్దీన్, నాయకులు అబ్రర్, ముర్తుజ, ఆలీం తదితరులు పాల్గొన్నారు.

ఫిర్జాదిగూడ నూతన టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్‌గా ప్రశాంతి

మేడిపల్లి, మే13 ప్రభాతవార్త ; ఫిర్జాదిగూడ నూతన టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా ప్రశాంతి బాధ్యతలు స్వీకరించారు. ప్రశాంతి జనగాంలో విధులు నిర్వహిస్తూ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో కూడా అదనపు బాధ్యతలు స్వీకరించార. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తానాని ప్రశాంతి అన్నారు .

నేటి నుండి త్రినేత్ర ఆంజనేయ స్వామి జాతర

వనస్థలిపురం. మే.13.ప్రభాతవార్త : బి.యన్.రెడ్డి. నగర్ డివిజన్ లోని సాహెబ్ నగర్ లో వెలసిన శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయానికి నాలుగు వందల సంవత్సరాల ఘన చరిత్ర కలిగివుంది.ఇక్కడ స్వామికి దర్శించుకుని కోరికలు కోరుకుంటే అవి నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ ఆలయానికి నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తూవుంటారు. ముఖ్యంగా మంగళ,శని వారాల్లో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి భక్తితో స్వామివారి ని దర్శించుకుంటారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి జాతరను ఈనెల 14 నుండి 16 వరకు గ్రామప్రజల సహకారంతో మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి జాతరలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి జాతర నిర్వాహకులు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలి

తుర్కయంజాల్ మే 13, ప్రభాతవార్త

సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక చట్టాలను పరిరక్షించాలని, కనీస వేతనాలు 26,000 గా నిర్ణయించి అమలు చేయాలని ఇతర ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్తంగా అఖిలభారత కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్ ల ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడ లోని ఇబ్రహీంపట్నం ఆర్టిఏ అధికారి సుభాష్ చంద్ర రెడ్డి వారికి సిఐటయు ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కడారి రాములు, సిఐటియు తుర్కయంజాల్ మున్సిపల్ నాయకులు జే ఆశీర్వాదం, తుర్కయంజాల్ టాటా ఏస్ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ నాయకులు రొక్కం శేఖర్ రెడ్డి, డి రామకృష్ణారెడ్డి , తదితరులు పాల్గొన్నారు

పారిశుధ్య కార్మికులకు గొడుగులు, టోపీలు, వాటర్ బాటిళ్ల పంపిణి

సరూర్‌నగర్, మే 13 ప్రభాతవార్త:

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న పారిశుధ్య సిబ్బందికి మంగళవారం గొడుగులు, వాటర్ బాటిళ్లు, టోపీలు పంపిణీ చేశారు. వేసవిలో బహిరంగ ప్రదేశాల్లో పని చేసే పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వాటిని కమీషనర్ పి.సరస్వతి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా పారిశుధ్య సిబ్బంది జాగ్రత్తగా ఉంటూ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమీషనర్ శ్యామ్ సుందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై ఎమ్మెల్యే మర్రి పర్యటన

మల్కాజిగిరి మే13,ప్రభాతవార్త :

గౌతమ్ నగర్ డివిజన్లోని మిర్జాలగూడ చిన్మయి మార్క్ , వెంకటాద్రి నగర్ లలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు వివిధ శాఖల అధికారులతో కలిసి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పర్యటించారు. మల్కాజ్గిరి నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడ చిన్మయి మార్క్ లో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి . ఈ సందర్భంగా వరద ముంపు గురవుతున్న చిన్మయ మార్గంలో వరద నీరు సజావుగా పోవడానికి వాటర్ వెంట్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే చిన్మయి మార్గంలో ఉన్న 277 గజాల పార్కు స్థలంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం వెంకటాద్రి నగర్ లో పర్యటించి స్థానికంగా నెలకొన్న రోడ్డు, భూగర్భ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించా

లని కోరారు. హనుమాన్ పేట్ లోనీ రైల్వే లైన్ కింది నుండి కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (వెంట్) ను ఎమ్మెల్యే పరిశీలించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నుండి మరో డ్రైనేజీ లైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఏసిపి శ్రీనివాస్, డి ఈ లౌక్య, ఏఈ దివ్య జ్యోతి, నాయకులు జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్, బీ ఆర్ఎస్ పార్టీ నాయకులుపాల్గొన్నారు.

అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవడానికి అధికారుల వెనుకడుగు ?

-నేడో రేపో సెల్లార్ స్లాబు నిర్మాణం! ..కాలయాపన చేస్తున్న అధికారులు

సైదాబాద్, మే 13 ప్రభాతవార్త: ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా లక్ష్మీనగర్ చౌరస్తాలో ఒక భవన నిర్మాణదారు సెల్లార్ నిర్మాణం చేపడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తూ తూతూ మంత్రంగా చర్యలు చేపడుతూ పరోక్షంగా అక్రమ నిర్మాణానికి సహకరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు నోటీసులతో కాలం వెళ్లదీస్తుండడంతో రేకుల చాటున సదరు నిర్మాణదారు సెలవు దినాల్లో పనులు చేస్తున్నారు. ప్రస్తుతం సెల్లార్ స్లాబ్ వేయడం కోసం చెక్కను కొట్టి సిద్ధం చేశారు. ఒకటి రెండు రోజుల్లో స్లాబు వేసే అవకాశం ఉంది. సెల్లార్ నిర్మాణం కోసం గుంతను తవ్వడం మొదలు పెట్టినప్పుడే స్థానిక కాలనీ సంక్షేమ సంఘంతో పాటు పలువురు ఈ అక్రమ నిర్మాణం పై ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు మాత్రం నోటీసులు, సీజ్ పేరిట కాలయాపన చేస్తుండడంతో ప్రస్తుతం నిర్మాణం

సెల్లార్ స్లాబు వేయడం కోసం సిద్ధం చేసిన దృశ్యం

మొదటిస్లాబ్ దశకు చేరుకుంది. అక్రమ నిర్మాణంపై ఫిర్యాదులు అందినా నిర్మాణం పూర్తయ్యే వరకు అధికారులు వేచి చూసే ధోరణిని అవలంభించడంలోని ఆంతర్యమేమిటన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

చర్య తీసుకుంటాం : డిసి మంగతాయారు

లక్ష్మీనగర్ చౌరస్తాలో అక్రమ నిర్మాణంపై ఇప్పటికే ఫైనల్ నోటీసు జారీ చేయడం జరిగిందని, పోలీసుల సహకారంతో చర్య తీసుకుంటామని డిసి మంగతాయారు తెలిపారు.

మీర్‌పేట్ కార్పొరేషన్ స్మశానవాటికల్లో కనీస సౌకర్యాలు కల్పించండి: బిజెపి

సరూర్‌నగర్, మే 13 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మీర్‌పేట్ పెద్ద చెరువు, లెనినగర్ వాటర్ ట్యాంక్, జిల్లెలగూడలలో ఉన్న మూడు ప్రధాన స్మశాన వాటికల్లో కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతిచారి, తులసి ముఖేష్ ముదిరాజ్‌లు కోరారు. ఈ మేరకు మంగళవారం వారు పార్టీకి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులలతో కలిసి కార్పొరేషన్ కార్యాలయంలో కమీషనర్ పేరిట వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రధాన స్మశానవాటికల్లో కనీస వసతులు లేకపోవడం వల్ల ఇక్కడికి వచ్చే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్మశానవాటికలు చెత్తా చెదారంతో పిచ్చి మొక్కలతో ఉన్నాయనీ స్నానాల గదుల నిర్వహణ, విద్యుత్ సౌకర్యం సరిగ్గా లేదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో స్మశానవాటికల నిర్వహణ సక్రమంగా ఉండేటట్లు చేసి కనీస సౌకర్యాలు కల్పించాలని వారు కమీషనర్‌ను కోరారు. రోహింగ్యాలను తనిఖీ చేయాలి కార్పొరేషన్ పరిధిలో బర్మాకు చెందిన శరణార్థులు రోహింగ్యాల కదలికలపై ఆరా తీయాలని బిజెపి అధ్యక్షులు మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కీసర నాగరాజుకు ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ ప్రాంతంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలు పొందిన ఆధార్‌కార్డులు, ఇతర కార్డులను తనిఖీ చేయాలని వారు ఇన్స్పెక్టర్‌ను కోరారు. వినతి పత్రాలు సమర్పించిన వారిలో మీర్‌పేట్ కార్పొరేషన్ బిజెపికి చెందిన కీసర గోవర్ధన్‌రెడ్డి, కోడూరు సోమేశ్వర్, సూల ప్రభాకర్, గాజుల మధు, భీమ్‌రాజ్, తుమ్మల రమేష్ ముదిరాజ్, సిద్దాల శ్రీనివాస్, రాఘవేందర్, హైందవిరెడ్డి, కృష్ణారెడ్డిలతో పాటు పలువురు ఉన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పిస్తున్న బిజెపి అధ్యక్షులు బిక్షపతిచారి, ముఖేష్ ముదిరాజ్‌లు

నాదర్‌గుల్‌లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

భాగ్యనగర్ సొసైటీ రైతులకు అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు: చిత్రంలో ఛైర్మన్ మ ర్రి నర్సింహారెడ్డి, వైస్ ఛైర్మన్ బంగారు బాబు తదితరులు

సరూర్‌నగర్, మే 13 ప్రభాతవార్త: బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ కేంద్రంగా పని చేస్తున్న భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘంలో మంగళవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో స్థానిక భాగ్యనగర్ సొసైటీ ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయంలో సుస్థిర ఆదాయం ఎలా పొందాలి తదితర అంశాలపై అన్నదాతలకు డిజిటల్ అగ్రికల్చర్ డైరెక్టర్ డాక్టర్ బి.బాలాజీ నాయక్, నీటి యాజమాన్యం సీనియర్ సైంటిస్టు, డాక్టర్ టిఎల్ నీలిమ, ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ డి.రజని, బాలాపూర్ మండల వ్యవసాయాధికారి ఎ.సకలేష్, బాలాపూర్ క్లస్టర్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ టి.నిఖిత తదితరులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ బంగారు బాబు, మాజీ ఛైర్మన్ పెత్తుల్ల పుల్లారెడ్డి, ఏనుగు రాంరెడ్డి, ఏనుగు వెంకట్‌రెడ్డి, యెల్చల రామ్మోహన్‌రెడ్డి, మర్రి అంజిరెడ్డి, బాలనర్సింహ యాదవ్‌లతో పాటు సొసైటీ సిఇఓ పిండి నారాయణరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కాలనీలో మార్నింగ్ వాక్ చేసిన జోనల్ కమిషనర్

సమస్యలు పరిషత్ పరిశీలిస్తున్న హేమంతకేశవ్‌పాటిల్, ప్రేమమహేశ్వర్‌రెడ్డి

ఎల్‌బినగర్, మే 13 ప్రభాతవార్త:

వివేకానందనగర్‌కాలనీలో మార్నింగ్‌వాక్‌లో భాగంగా మంగళవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్‌కేశవ్ పాటిల్, గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డితో కలిసి పర్యటించి పలు సమస్యలను తెలుసుకున్నారు.వివేకానందనగర్ బస్సుస్టాప్ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు అక్రమ పార్కింగ్ చేయడంతో వివేకానంద నగర్ కు వచ్చే బస్సు కూడా రావటం లేదని కాలనీవాసులు తెలిపారు. వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి రామాలయం వరకు పూర్తిగా వాహనాలు పార్కింగ్ చేయడంతో రోడ్డు ఇరుగ్గా మారిందన్నారు. వర్షాకాలంలో వరదనీరు బయటికి వెళ్లకపోవడంతో చిన్నపాటి వర్షానికి కాలనీ ముంపుకు గురవుతోందని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కమిషనర్ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సరూర్‌నగర్ సర్కిల్ ఉపకమిషనర్ సుజాత, ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఈఈ శ్రీనివాస్, డిఈ విజయ్,ఏఈ రూపా, డిఈ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

మాదన్నపేట ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న వైస్ ఛైర్మన్ కోట్ల శ్రీనివాస్

సైదాబాద్, మే 13 ప్రభాతవార్త: మాదన్నపేట మార్కెట్‌లో రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని హైద్రాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ మాదన్నపేట ఎస్‌హెచ్ఓ ఆంజనేయులుకు ఫిర్యాదు చేశారు. అనంతరం కోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మార్కెట్‌లో వ్యాపారాలు నిర్వహించుకోవడానికి ప్రభుత్వం మార్కెట్ కమిటీ ద్వారా 62 మందికి లైసెన్సులు ఇవ్వడం జరిగిందన్నారు. నిబంధనల ప్రకారం వారికి కేటాయించిన స్థలంలోనే వ్యాపారాలు నిర్వహించుకోవాల్సి ఉన్నప్పటికీ కొంతమంది రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తుండడం వల్ల క్రయ, విక్రయ దారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. రోడ్లను ఆక్రమించడం వల్ల మార్కెట్ మొత్తం గజిబిజిగా మారి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. రోడ్లను అక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

ఉప్పల్, మే 13 ప్రభాతవార్త : ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పలు ఇళ్లలో సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఒక వ్యక్తిని ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. గత కొద్ది రోజుల క్రితం ఉప్పల్ బాలాజీ ఎన్‌క్లేవ్, సాయి రాంనగర్, రాఘవేంద్రనగర్ కాలనీలలో రాత్రి వేళలలో ఇళ్లలో సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రామంతాపూర్ డీమార్ట్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా సుంచు సాల్మన్‌రాజు(46)ను మంగళవారం పట్టుకున్నట్లు తెలిపారు. క్యాటరింగ్ పనిచేసి జీవనం సాగిస్తున్నాడని, ఇతను ఎపిలోని కర్నూల్ జిల్లా వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు తెలిపారు. గతంలో కూడా జవహర్‌నగర్, కుషాయిగూడ, కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో సైకిల్ దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మారెడ్డి అనారోగ్యంతో మృతి

నాచారం, మే 13 ప్రభాతవార్త : బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కంటెస్టెడ్ కార్పోరేటర్ అంపాల పద్మారెడ్డి మంగళవారం నాచారంలోని తన నివాసంలో అనారోగ్యంతో మరణించారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాదపడుతున్నాడు.ఈ క్రమంలో ఆయన మృతి చెందారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, కార్పోరేటర్లు శాంతి సాయిజన్ శేకర్, శ్రీవాణి వెంకటర్ రావు, మాజీ మేయర్ బండ చంద్రారెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి, బిజేపీ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, బిజేపీ నాయకులు రాగిరి మోహన్ రెడ్డి, గోపాల్ గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నా రు.

డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు : కార్పొరేటర్

వనస్థలిపురం మే.13.ప్రభాతవార్త : బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ ,క్రాంతి యువజన సంఘం భవన వద్ద భూగర్భ డ్రైనేజీ నిర్మాణపు పనులకు రూ.17.5 లక్షలు మంజూరైనట్లు స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు. బుధవారం పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో కార్పొరేటర్ లచ్చిరెడ్డి జలమండలి మేనేజర్ సిరివెన్నెల లతో కలిసి ఆప్రాంతాన్ని పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ,లెవెల్స్‌ను చూసుకొని పనులు చేపట్టాలని అధికారికి సూచించారు.కార్యక్రమంలో నాయకులు కొంగరి మహేష్, సురేష్ కుమార్,మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పునీత అంతోని మహోత్సవంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్ మే 13 (ప్రభాతవార్త) తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడ లో జరిగే పునీత అంతోని వారి మహోత్సవమునకు (గుడి పండుగ) కు ముఖ్యఅతిథిగా హాజరైన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మరియు తెలంగాణ పిసిసి సభ్యులు కాకుమాను సునీల్ వారు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ హరిత యాదగిరి , ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, సామా భీమ్ రెడ్డి, మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మొబైల్ వ్యాపారస్తులకు గొడుగులు దొహదం

-జిల్లా గవర్నర్ లయన్ మనోహర్ రెడ్డి

వీధి చిరు వ్యాపారులకు పెద్ద గొడుగులను పంపిణీ చేస్తున్న దృశ్యం...

కుషాయిగూడ, మే 13,ప్రభాతవార్త : వీధుల్లో సంచార వ్యాపారం చేసే నిరుపేదలైన మొబైల్ వ్యాపారస్తులకు పెద్ద గొడుగులు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా 320 హెచ్ గవర్నర్ ఎలెక్ట్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ కార్యాలయంలో వీధి నిరుపేద వ్యాపారులైన 100 మందికి పెద్ద గొడుగులను జిల్లా గవర్నర్ మనోహర్ రెడ్డి ఉచితంగా అందజేయగా, సెకండ్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ ఎలెక్ట్ లయన్ అశోక్ కుమార్ సైన్ 50 మంది వికలాంగులైన వారికి గొడుగులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో వర్షాకాలంలో అన్ని కాలాలలో రోడ్ల వెంట వీధులలో ఎండకు వర్షానికి చలికి ఇబ్బంది పడే వారికి గొడుగులు పెంచాలనే యోచనతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో అనేక మంది ప్రముఖ లయన్లు పాల్గొన్నారు, వీరిలో డిజి ఎలెక్ట్ గంప నాగేశ్వర్ రావు,చీఫ్ అడ్వైజర్ పిడిజి లయన్ ఎ లింగారెడ్డి ,చీఫ్ అడ్వైజర్ ఈవెంట్స్ పిడిజి లయన్ పి రవీంద్ర నాథ్ గుప్తా,డిసిఎస్ కమలాకర్ ముస్త్, డిసిటి ఎస్ పి వై రెడ్, డిస్టిక్ కో ఆర్డినేటర్, పి ఆర్ ఓ లయన్ కొత్తపెల్లి రాంబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవారి కళ్యాణ మహోత్సవం

ఉత్సవాల్లో పాల్గొన్న దయానందగుప్తా

ఎల్‌బినగర్, మే 13 ప్రభాతవార్త: కొత్తపేట డివిజన్ వినాయకనగర్‌లోని శ్రీబంగారు గవ్వల రేణుక ఎల్లమ్మ దేవాలయంలో 15వ వార్షిక వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా, యువ నాయకులు బొగ్గారపు శరత్‌చంద్ర, లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ బి.విజయరంగ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ కట్ట వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వారిని శాల్వాలతో ఘనంగా సన్మానించారు. కళ్యాణం తొలగించడానికి భక్తులు తరలివచ్చారు.

సౌమ్యశ్రీనీ అభినందించిన ఉప్పల

సౌమ్యశ్రీని సన్మానిస్తున్న శ్రీనివాస్‌గుప్తా

ఎల్‌బినగర్, మే 13 ప్రభాతవార్త: సీబీఐ సబ్‌ఇన్స్పెక్టర్‌గా ఎంపికైన మిర్యాలగూడకు చెందిన సన్నిధి కోటయ్య సునీత కుమార్తె సౌమ్యశ్రీని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ తెలంగాణలో తొలిసారిగా సిబిఐ అధికారిగా ఎంపిక కావడం యావత్ ఆర్య వైశ్యులకు గర్వకారణం అన్నారు. సౌమ్యశ్రీ మంచి అధికారిగా పేరు తెచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. నేటి యువతులు సౌమ్యశ్రీనీ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ ప్రధాన కార్యదర్శి పంబా చంద్రశేఖర్, మహిళ విభాగం అధ్యక్షురాలు చందా భాగ్యలక్ష్మి, ప్రధానకార్యదర్శి మంజుల, నలిని, తులసి, స్వాతి, ప్రవీణ్, రాజు, వర్ధన్, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తున్న బిజెపి

ఎల్‌బినగర్, మే 13 ప్రభాతవార్త:

చైతన్యపురి డివిజన్లోని బోడపూడి వెంకటేశ్వర స్మార్త కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో మున్సిపల్ కార్మికుల సమావేశం మంగళవారం నిర్వహించారు. మల్లెపాక వీరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి రంగారెడ్